# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 22, డిసెంబర్ 2025




## నేడు నూతన సర్పంచ్‌ల

# ప్రమాణ స్వీకారం

* ముగియనున్న స్పెషలాఫీసర్ల పాలన
* ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

– కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

2లో..






## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తొలగించే కుట్రలు

# కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి

✯ డిసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి

రామకృష్ణాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నిరుపేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, తొలగించే కుట్రలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని మంచిర్యాల డీ.సి.సి అధ్యక్షుడు పిన్నింటి రఘు నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో ఠాగూర్ స్టేడియం ముందు గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, బైటాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ 2004లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం పాటు చర్చించి గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు ఉపాధిని కల్పించాలనే సంకల్పంతో 2005లో చట్టం చేసి 2006 నుంచి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. వంద శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తూ 20 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుస్తున్న పథకాన్ని వికసిత్ భారత్ మిగతా 2లో..



# అస్తవ్యస్తంగా డ్రైనేజీ



✶ అయినం గ్రామంలో కూలిన డ్రైనేజీ

✶ రాళ్లగూడెం గ్రామంలో రోడ్డు పై డ్రైనేజి నీరు

✶ ఇట్యాల గ్రామంలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

దహెగాం, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

దహెగాం మండలంలోని కొన్ని గ్రామపంచాయతీ లలో మురుగునీటి కాలువలు లేవు, కొన్ని గ్రామాలలో మురుగు కాలువలు ఉన్న అవి కూలిపోయి మురుగు నీరు ఆగి రోడ్డు పై పారుతున్నాయి. దహెగాం మండలంలోని రాళ్లగూడ, ఇట్యాల గ్రామంలోని రోడ్డుపై మురుగునీరు పారుతుంది. మెయిన్ రోడ్డు పై ఇండ్లలోని మురుగునీరు రోడ్లపై పారుతుంది వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తుంది సర్పంచుల కాల వ్యవది అయినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులు గ్రామ నిర్వహణ చూసుకునేవారు.నిధులు లేక గ్రామంలలో పారిశుధ్య లోపం ఏర్పడింది. ఇటీవల మిగతా 2లో..



# యూరియా.. ఇక సులువు



✤ ఆన్లైన్లో బుకింగ్ ✤ అందుబాటులోకి ఫర్టిలైజర్ యాప్

✤ అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ



2లో..

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

గత సీజన్లో రైతులు యూరియా కోసం నానా పాట్లు పడ్డారు. ఒక్క యూరియా బస్తా దొరికితే చాలు అన్నట్లుగా పరిస్థితి ఉండేది. ఇక నుంచి రైతులకు ఇలాంటి బాధలు లేకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ఎక్కడి నుంచైనా యూరియాను బుక్ చేసుకోవచ్చు కొత్త విధానం త్వరలో అమల్లోకి రానుంది. దీనిపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు..

# ఘనంగా అయ్యప్ప ఆరాట్టు ఉత్సవం



జన్నారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అయ్యప్ప దీక్షలో అయ్యప్ప స్వామికి అత్యంత పవిత్రమైన పూజ ఆరాట్టు ఉత్సవం. శబరిమలలో అయ్యప్ప స్వామికి ఎలాగైతే ఆరాట్టు ఉత్సవం నిర్వహిస్తారో అదేవిధంగా జన్నారం మండల కేంద్రంలోని హరి హర పుత్ర అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆరాట్టు ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య ఉత్సవ విగ్రహాలను మండలంలోని బాదంపెల్లి గోదావరి నదీ తీరంలో వేద పండితులు కాకెరీ రాజనరేంద్ర శర్మ ,సంజయ్ త్రిపాఠిల ఆధ్వర్యంలో అభిషేకాలు,అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గోదావరి మిగతా 2లో..



బోర్లకుంట గ్రామపంచాయతీ లోని రాళ్లగూడ గ్రామంలో డ్రైనేజి కాలువ లేక రోడ్డుపై మురుగునీరు

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ

(మొదటిపేజీ తరువాయి)

నూతన సర్పంచులు భాద్యతలు చేపట్టిన తర్వాత గ్రామలలోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం కార్మికులతో పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా అయ్యప్ప ఆరాట్టు ఉత్సవం

(మొదటిపేజీ తరువాయి)

నదిలో చక్ర స్నానాలు నిర్వహించారు. అక్కడినుండి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి అయ్యప్ప దేవాలయం వరకు స్వాములు పేటతుళ్ళి ఆడుతూ,భజనలు చేస్తూ వెళ్లారు. ఈ ఆరాట్టు ఉత్సవంలో ఆలయ అధ్యక్షుడు శీల చంద్ర శేఖర్ గురు స్వామి, కోశాధికారి రమేష్ గౌడ్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి కిషన్ రెడ్డి, గురు, గద, గంట, కత్తి, కన్నె స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

# నేడు నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

నూతన సర్పంచ్లు, వార్డుసభ్యులు ఈనెల 22న (నేడు) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పలుచోట్ల కొత్త సర్పంచ్లు సొంత ఖర్చులతో జీపీ భవనాలకు రంగులు, ఏమైనా మరమ్మతులు ఉంటే చేయిస్తున్నారు. ఇదిలా ఉండగా.. స్పెషల్ ఆఫీసర్లచే ప్రమాణ స్వీకారం జరుగను న్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ముగియనున్న స్పెషల్ ఆఫీసర్ల పాలన..

కాగజ్‌నగర్ మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే సర్పంచ్ల పదవీ కాలం ముగిసిన తర్వాత 2024 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రారంభమైన స్పెషలాఫీసర్ల పాలన ప్రస్తుతం సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీ కారంతో ముగియనుంది.

## పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం

రెండు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. దీంతో పంచాయతీ కార్యదర్శులే గ్రామాల్లో నిర్వహణ బాధ్యతలు చూసుకోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పులు తెచ్చి పెట్టినా బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెలలో జరిగిన ఎన్నికల ఖర్చు సైతం పంచాయతీ కార్యదర్శులు పెట్టాల్సి పరిస్థితి ఏర్పడింది.

## 22న ప్రమాణ స్వీకారం

వాస్తవానికి ఈనెల 20వ తేదీన గ్రామపంచాయతీల పాలక మండళ్ల ప్రమాణ స్వీకారం ఉండగా అనివార్య కారణాలతో వాయిదా వేశారు. దీంతో ఈనెల 22న (సోమవారం) సంబంధిత అధికారులు జీపీల్లో ప్రమాణస్వీకార కార్యక్రమాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, స్పెసల్ ఆఫీసర్లే సర్పంచ్లు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## సమస్యల స్వాగతం

రెండు సంవత్సరాలుగా నిధులు లేక గ్రామాల్లో చాలా సమస్యలు పేరుకుపోయాయి. నూతన సర్పంచ్లకు సమస్యల పరిష్కారం సవాల్ మారనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు విడుదలైతేనే సమస్యలకు పరిష్కారం లభించనుంది.

# యూరియా.. ఇక సులువు

(మొదటిపేజీ తరువాయి)

## ఎలా నమోదు చేసుకోవాలంటే..

యాప్‌ను ఓపెన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకం నంబర్, భూమి లేని కౌలు రైతులైతే ఆధార్ నంబర్ ఆధార్ నెంబర్ సహాయంతో లాగిన్ కావాలి. అందులో నమోదు చేసే సెల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. దాని సహాయంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం పంటల వివరాలు నమోదు చేయాలి. సాగు భూమిని బట్టి ఎన్ని బస్తాల యూరియా రైతుకు ఇవ్వాలో యాప్ చూపిస్తుంది.

## ఆన్‌డ్రాయిడ్ ఫోన్లు వాడే వారి సంఖ్య తక్కువ..

రైతుల్లో ఆన్‌డ్రాయిడ్ సెల్ ఫోన్ వాడే వారి సంఖ్య తక్కువగా ఉంటుంది. వీరికి యూరియా ఎలా సరఫరా చేయాలన్నది ప్రభుత్వం నిర్ణయించాల్సి ఉంటుంది.

## ఎక్కడి వారు అక్కడే..

సాగు భూమి ఉన్న జిల్లా నుంచే బుక్ చేసుకోవాలి. ఒకసారి తీసుకున్నాక మళ్లీ 15 రోజుల వరకు అవకాశం ఉండదు. సమీపంలో ఉండే డీలర్ల పేర్లు కనిపిస్తాయి. అందు లో ఒకరిని ఎంపిక చేసుకుంటే 48 గంటల్లోపు బస్తాలు తీసుకోవచ్చు. ఈ సమయం దాటితే మాత్రం రైతు పేరు తొలిగి పోతుంది. మరోసారి బుక్ చేసుకోవాల్సిందే. కౌలు రైతులు బుక్ చేసుకుంటే సదరు భూమి యజమాని సెల్ ఫోన్‌కు ఓటీపీ వస్తుంది.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తొలగించే కుట్రలు

# కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

(మొదటిపేజీ తరువాయి)

జీ రామ్ జీ పథకంతో మార్చివేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కొత్త పథకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో రాహుల్ గాంధీ నేతృత్వం లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లోజిల్లా అధికార ప్రతినిధి ఒడ్నలా శ్రీనివాస్,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జంగం కళ,కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, పలిగిరి కనకరాజు, శ్యామ్ గౌడ్, మొట్ట సుధాకర్, పోలం స్నత్య, గోపు రాజం, ఎర్రబెల్లి రాజేష్, ప్రేమ్ సాగర్, రామస్వామి, ఆకుల వెంకటస్వామి, కుర్మ సురేందర్, మేకల శ్రీను, నక్క శ్రీను, బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ రామ్ సాయి, రవీందర్, మారేపెల్లి రాజయ్య, ప్రకాష్, పోగుల లచ్చులు, కనకం వెంకన్న, పందిన కృష్ణ, బంగారి ప్రసాద్, టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ లాడెన్, కనుక్కుట్ల కనకయ్య, కొక్కుల సతీష్, సరేష్, పుల్లూరి కళ్యాణ్, యమహా శ్రీనివాస్, లంక రాజేష్ మహిళ నాయకురాళ్లు సృజన, శారదా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన..

**బెజ్జూర్, ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రతి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు వారు తెలిపారు.పేద ప్రజలకు ఎంతో మేలు చేసే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి మాత్మ గాంధీ పేరు లేకుండా చేయడం ఎంతో దుర్మార్గమని అన్నారు.ఇప్పుడు పేరు మార్చి అనంతరం పథకాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీ వర్ధన్,పార్టీ అధ్యక్షుడు భూస శంకర్,జై బాబు జై భీమ్ మండల కన్వీనర్ కొడిపె విశ్వేశ్వర్,నాయకులు దుర్గం లక్ష్మి, హన్మంతు, లక్ష్మణ్,శైలేష్,సర్వర్,శంకర్ పాల్గొన్నారు.



పెంచికల్ పేట్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**పెంచికల్‌పేట్, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి, దాని స్థానంలో వికసిత్ భారత్ జి.రామ్.జి గా మారుస్తూ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పెంచికల్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదల ఆకలి తీర్చే అతి ముఖ్యమైన పథకం అలాంటి పథకానికి గాంధీజీ పేరు ఉండటం దేశానికి గర్వకారణం ఆ పేరును తొలగించడం అంటే పేదలని, జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమే అని విమర్శించారు. రాజకీయ కక్ష్యతో పథకాల పేర్లు మార్చడం దుర్మార్గమైన చర్య, గాంధీజీ పేరు తొలగించడం దేశ చరిత్రను మసకబార్చే ప్రయత్నం, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని పాత పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల రాజన్న, పెంచికల్ పేట్ సర్పంచ్ షేక్ ఉస్మాన్, నాయకులు చంద్రకాంత్, భుజంగా రావు, శ్రీనివాస్, కృష్ణ, నందు, సంతోష్, ఆశన్న, తిరుపతి, అతహ బేగ్, చందు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**చింతలమానేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులు పట్టుకుని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ నిర్ణయం అత్యంత దుర్మార్గమైనదని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సులకరి మహేష్ మాట్లాడుతూ గాంధీజీ పేరు తొలగించడం ఆయన ఆశయాలకు అవమానమని విమర్శించారు. ఇది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్షసాధింపేనని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన ఈ పథకం కోట్లాది పేద కుటుంబాలకు జీవనాధారంగా మారిందన్నారు. అలాంటి పథకంపై మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గాంధీ పేరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. దాన్ని ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు.ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబ్బా సర్పంచ్ సంతోష్ , మాజీ ఎంపీపీ దుబ్బుల నానయ్య, యూత్ అధ్యక్షులు బండి మహేష్, ఉమ మహేశ్ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం..

**లింగాపూర్ సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ ✪ సర్పంచ్‌తో ప్రభాతవార్త ప్రత్యేక ఇంటర్వ్యూ**

లింగాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

*గ్రామీణ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తూ లింగాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన జాదవ్ రాజశేఖర్. ఏం.టేక్, ఎం.బీ.ఏ వరకు ఉన్నత విద్యను పూర్తి చేసి, వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేసి మంచి అనుభవం సంపాదించినప్పటికీ, స్వగ్రామ ప్రజల సేవే తన జీవిత లక్ష్యమని భావించి ప్రజాసేవ రంగంలోకి అడుగుపెట్టిన వ్యక్తిత్వం ఆయనది. సాధారణ ప్రజలతో మమేకమయ్యే స్వభావం, స్పష్టమైన ఆలోచనలు, నిజాయితీగల నాయకత్వం కారణంగా గ్రామ ప్రజలలో ఆయనపై అపారమైన నమ్మకం ఏర్పడింది. అదే నమ్మకం ఈ ఎన్నికల్లో ఘన విజయంలో ప్రతిఫలించింది. ..*

**ప్రశ్న :** సర్పంచ్‌గా విజయం సాధించిన తర్వాత మీ మొదటి స్పందన ఏమిటి?

**జవాబు :** ఈ విజయం నాది అనే కంటే లింగాపూర్ గ్రామ ప్రజలదే. నాపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన ప్రతి గ్రామస్తుడికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ నమ్మకాన్ని ఎప్పటికీ వృథా చేయకుండా నిజాయితీగా పనిచేస్తాను.

**ప్రశ్న :** మీరు ఎం.బీ.ఏ చదివి ఉద్యోగాలు చేసినప్పటికీ రాజకీయాల్లోకి రావడానికి కారణం ఏమిటి?

**జవాబు :** ఉద్యోగం ద్వారా వ్యక్తిగత జీవితం బాగుపడుతుంది. కానీ ప్రజాసేవ ద్వారా ఒక గ్రామం, ఒక సమాజం బాగుపడుతుంది. మా గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, వాటికి పరిష్కారం చూపాలనే తపనతో ప్రజాసేవను ఎంచుకున్నాను.

**ప్రశ్న :** వ్యవసాయం రంగానికి సంబంధించి మీ ప్రధాన ప్రణాళికలు ఏమిటి?

**జవాబు :** వ్యవసాయం మా గ్రామానికి వెన్నెముక. రైతులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చేస్తానునీటి సమస్య పరిష్కారానికి చెరువులు, బోర్లు సమర్థవంతంగా వినియోగించేందుకు చర్యలుసేంద్రియ వ్యవసాయం, ఆధునిక పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు రైతులకు మార్కెట్ సమస్యలు రాకుండా సహకారంఇవన్నీ నా ప్రాధాన్యతలు.



**జాదవ్ రాజశేఖర్**
**లింగాపూర్ సర్పంచ్**




**ప్రశ్న:** విద్య రంగంలో మీరు తీసుకునే చర్యలు ఏమిటి?

**జవాబు :** విద్యే భవిష్యత్తు.ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధివిద్యార్థుల డ్రాపౌట్ తగ్గించే చర్యలుప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహంతల్లిదండ్రుల్లో విద్యపై అవగాహన పెంచడంఈ దిశగా ప్రత్యేక దృష్టి పెడతాను.

**ప్రశ్న:** యువత ఉపాధి పై మీ అభిప్రాయం ఏమిటి?
కోసం మీ ఆలోచనలు ఏమిటి?

**జవాబు :** గ్రామ యువత ఉద్యోగాల కోసం బయటకు వలస వెళ్లకుండా గ్రామంలోనే అవకాశాలు కల్పించాలి.స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలుస్వయం ఉపాధి పథకాలకు ప్రోత్సాహంపోటీ పరీక్షలకు మార్గనిర్దేశంయువత శక్తినే గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తాను.

**ప్రశ్న:** ప్రజలకు మీరు ఇవ్వాలనుకునే హామీ ఏమిటి?

**జవాబు :** సర్పంచ్‌గా కాదు, మీలో ఒకడిగా పనిచేస్తాను.అవినీతికి తావులేకుండా, పారదర్శకంగా పాలన సాగిస్తాను.గ్రామ అభివృద్ధే నా లక్ష ్యం – ప్రజల నమ్మకమే నా బలం.

**ప్రశ్న:** చివరిగా గ్రామ ప్రజలకు చెప్పాలనుకునే సందేశం?

**జవాబు :** ఈ గ్రామం మనందరిది.ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరం.మీ సూచనలు, సహకారంతో లింగాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను.



రామోజీ అరుణ్, అతని తండ్రిని సన్మానిస్తున్న నాయకులు

## గ్రూప్ 3లో ఉద్యోగం సాధించిన అభ్యర్థికి సన్మానం

సారంగాపూర్, డిసెంబర్21, ప్రభాతవార్త:

మండలంలోని కౌట్ల(బి) గ్రామానికి చెందిన రామోజీ అరుణ్ గ్రూప్ 3 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. ట్రెజరీ అండ్ అకౌంట్ డిపార్ట్మెంట్లో సీనియర్ ఆడిటర్‌గా ఎంపికైనాడు. రామోజీ అరుణ్, అతని తండ్రిని గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, గ్రామ యువ బిజెపి నాయకులు సత్కరించి సన్మానించారు. యువత అరుణ్‌ను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విశ్వకర్మ సంఘ సభ్యులు తెలిపారు. గ్రామ సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, బిజెపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాజు రెడ్డి, సర్పంచ్ బల్గురి అజయ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఇటీవలి ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈనెల 22న ప్రమాణస్వీకారం చేయనున్నారు. అనంతరం పంచాయతీల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు చేసే ప్రమాణం ఇలా ఉంటుంది. సర్పంచ్/వార్డు సభ్యుడు అను నేను శాసనం ద్వారా ఏర్పాటు చేయ బడిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం, విధేయత కలిగి ఉండి, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని, భగవంతుని పేర సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను.. అనిప్రమాణం చేయాల్సి ఉంటుంది.

**ప్రమాణ పత్రంలో ఉండే అంశాలివే...**

నేను భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవిస్తానని గ్రామపంచాయ నా విధులను నిజాయితి, నిస్పక్షపాతంగా భక్తితో నిర్వహిస్తానని గ్రామ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని, గ్రామపంచాయతీ ఆస్తులు, నిధులను జాగ్రత్తగా వినియోగిస్తాను. గ్రామ ప్రజలకు సేవ చేయడానికి అంకితంగా ఉంటానని, దీనికి సాక్షిగా ఈ ప్రమాణపత్రంపై సంతకం చేస్తున్నా.

# పెటీక ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

**- రాష్ట్ర కమిటీతో కలిసి పనిచేయాలని ఏకగ్రీవ తీర్మానం**

నస్పూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త




సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జి కన్వీనర్ పేరం రమేశ్

నస్పూర్ ప్రెస్ క్లబ్ వేదికగా సింగరేణి పెటీక ఉద్యోగుల సమావేశం ఆదివారం ఇంచార్జి కన్వీనర్ పేరం రమేశ్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పెటీక సామాజిక వర్గ ఉద్యోగుల సమస్యలు, వారి సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులు, ఆరోగ్య భద్రత, సామాజిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర కమిటీకి అనుబంధంగా పనిచేస్తూ, హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. త్వరలోనే శ్రీరాంపూర్ ఏరియా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి వివరాలను రాష్ట్ర కమిటీకి అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో సుమారు 250 మంది ఉద్యోగులు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సభ్యులు గోవిందుల రమేష్, బరుపటి మారుతి, బోడకుంట ప్రణయ్ కుమార్, గోపతి మల్లేష్, గొల్ల మహేందర్, కార్యూరి మనోజ్, గోపతి సురేష్, ముద్దసాని కుమారస్వామి, పంచెరపుల నరేష్, ముత్తే సందీప్, కొట్టె శ్రీకాంత్, గొల్ల నాగరాజు, వినయ్ కృష్ణ, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 23న మీ డబ్బు మీ హక్కుపై అవగాహన సదస్సు

**- లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి**

ఆసిఫాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఖగమీ డబ్బు మీ హక్కుగగ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకులు, భీమా సంస్థలలో క్లెయిమ్ చేయకుండా ఉన్న డిపాజిట్లు, భీమా మొత్తాలను తిరిగి పొందడంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో రిజర్వ్ బ్యాంక్, బీమా సంస్థల ప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది పాల్గొంటారని, దరఖాస్తు ప్రక్రియపై పూర్తి సమాచారం అందించనున్నారని తెలిపారు. జిల్లా ప్రజలు తమ ఖాతా వివరాలు, గుర్తింపు పత్రాలతో శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉచిత మధుమేహ నిర్ధారణ, అవగాహన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :




వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్న సిబ్బంది

లయన్స్ క్లబ్ ఆఫ్ కాగజ్‌నగర్ కొత్తపేట వారి ఆధ్వర్యంలో కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మార్వాడి యువ మంచ్ సహకారంతో కాగజ్‌నగర్ పట్టణ ఆర్టీసీ బస్‌స్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ప్రతీ ఆదివారం నిర్వహించే ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ, అవగాహన శిబిరము ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు మధుమేహం పై అవగాహన పెంచుకుని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉచిత మధుమేహ షుగర్ వ్యాధి నిర్ధారణ, అవగాహన శిబిరములో 34 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ,అవగాహన శిబిరము ప్రతి ఆదివారము ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తామని ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రతన్ గేన్, లయన్ ప్రధాన కార్యదర్శి రవి వర్మ,లయన్ కార్యదర్శి అరుణ్ లోయ,కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



ధ్యానం చేస్తున్న సభ్యులు

## మైత్రి యోగా ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

**మంచిర్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో మైత్రి యోగా నేచర్ క్యూర్ సెంటర్‌లో ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కె.ఎన్. సుకుమార్, డా. సమీరా రెడ్డి,ధ్యానం యొక్క ప్రాముఖ్యతను రోజువారీ జీవితంలో వివరించారు. మాట్లాడుతూ, ప్రతిరోజూ కనీసం 20 నుంచి 30 నిమిషాలు ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చని అలాగేరక్తపోటు, మధుమేహం, మైగ్రేన్, హార్మోనల్ సమస్యలు, మానసిక సమస్యలు వంటి అనేక ఒత్తిడి జీవనశైలి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.నిత్య ధ్యానం వల్ల మనసుకు స్పష్టత, శాంతి లభిస్తుందని తెలిపారు.ధ్యానం పిల్లల వయసు నుంచే, కిశోర దశలో, మధ్య వయస్సులో వృద్ధాప్యంలో కూడా తప్పకుండా అభ్యసించాల్సిన అవసరం ఉందనితెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యుడు డా. త్రినాథ్ రావు పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## మందమర్రిలో అంతర్జాతీయ యోగా పోటీలు

**మందమర్రి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో నాలుగవ అంతర్జాతీయ యోగా పోటీలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలకు చీఫ్ జడ్జ్ రాజలింగు, టోర్నమెంట్ చైర్మన్ కొంపల్లి రమేష్, ఆర్గనైజింగ్ డైరెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ చైర్మన్ కొంపల్లి రమేష్ మాట్లాడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 300 మందికి పైగా యోగా క్రీడాకారులు ఈ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం యోగా పోటీల్లో కొత్తతనాన్ని చాటుతూ నూతన యోగా పద్ధతులు, ఆసనాలను ప్రదర్శించడం విశేషమని పేర్కొన్నారు.ఈ యోగా పోటీలు ఎంతో ఆసక్తికరంగా సాగనున్నాయని, ప్రజలంతా పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను తిలకించి యోగా నిర్వాహకులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## కవయిత్రీ సుబ్బాయమ్మకు ఆకసం సాహితీ పురస్కార ప్రదానం

**మంచిర్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

ఆదివారం రోజున ఆకసం 14వ వార్షికోత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం సాహితీ పురస్కార ప్రధాన ఆనవాయితీ కొనసాగిస్తున్నారు. సాహితీ రంగంలో విశేష సేవలు అందిస్తుఙ్నిల్లా సాహితీ సంరక్షణ సమితి ఉపాధ్యక్షురాలు ఈ సంవత్సరం ప్రముఖ కథా రచయిత్రి ఐ.వి. సుబ్బాయమ్మకి ఆకసం సాహితీ పురస్కారం 2025ను ప్రధానం చేశారు. ఆకసం సభ్యులు ఘనంగా సత్కరించి పురస్కార ప్రధానం చేసినందులకు సాహితీ సంరక్షణ సమితి కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దండనాయకుల వామన్ రావు తదితర సభ్యులు పాల్గొన్నారు.




సుబ్బాయమ్మకు సన్మానం చేస్తున్న దృశ్యం

# భోజనం మెనూ ప్రకారం అందేలా పర్యవేక్షణ చేయాలి

**- చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్‌లో వాటర్ హీటర్‌లు వెంటనే ఏర్పాటు చేయాలి - యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి**

**లక్షెట్టిపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహము, ఆశ్రమ పాఠశాల లక్షెటిపేటను ఆదివారం రోజున ఉదయం హాస్టల్‌ని సందర్శించి విద్యార్థులతో యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ... హాస్టళ్లలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతులు కల్పించాలి. నాణ్యమైన భోజనం, మెనూ ప్రకారం ఆహారం, చలికాలానికి వాటర్ హీటర్, శుభ్రమైన తాగునీరు, ఆరోగ్యకరమైన వాతావరణం తప్పనిసరిగా ఉండాలి. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ విధానంగా అమలు చేయాలని కోరుతున్నాం..ఎస్సీ హాస్టల్లో డైనింగ్ హాల్‌ని ఏర్పాటు చేయాలి, ప్లాట్‌ఫారం ఏర్పాటు చేయాలి. అదనపు గదులు ఏర్పాటు చేయాలి. శుభ్రమైన తాగునీరు, పరిశుభ్రమైన వంటగది, భోజనశాల తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.హాస్టల్ పరిసరాలు ఆరోగ్యకరమైవాతావరణంతో ఉండేలా నిరంతర శుభ్రత నిర్వహించాలి. విద్యార్థినుల సమస్యలను తెలుసుకునేందుకు అధికారులు నిరంతర తనిఖీలు చేపట్టాలి. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వ విధానంగా కచ్చితంగా అమలు చేయాలి.



సబ్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

## అమ్మవారిని దర్శించుకున్న సబ్ కలెక్టర్

**సారంగాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

మండలంలోని అడెల్లి మాహ పోచమ్మ దేవాలయాన్ని సబ్‌కలెక్టర్ కిషోర్ కుమార్ దర్శించుకున్నారు. ఆదివారం సబ్ కలెక్టర్‌కి ఆలయ చైర్మన్ భోజాగౌడ్, కార్యనిర్వాదికారి భూమయ్య స్వాగతం పలికారు. అనంతరం పూజారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందించారు. సబ్‌కలెక్టర్‌ను ఆలయశాలువాతో చైర్మన్ సన్మానించారు. కోరుట్ల హనుమాన్ భజన భక్త మండలి ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వారికి ఆలయ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అడెల్లి చైర్మన్ రాజేశ్వర్, నారాయణరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ చాలీసా పటిస్తున్న స్వాములు

## ప్రతి గ్రామంలో హనుమాన్ చాలీసా కొనసాగించాలి

**సారంగాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో ప్రతి శనివారం హనుమాన్ మందిర ప్రాంగణంలో హనుమాన్ చాలీసా పఠనం ప్రారంభించాలనే ఉద్దేశంతో కోటగిరి గోపి నిర్మల్ చేతులమీదుగా గ్రామస్తులు, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పఠనం ప్రారంబించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో శనివారం గ్రామాలలో హనుమాన్ చాలీసా పఠించాలని, హిందూ ఐక్యతను పెంపొందించాలని, సాంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని తెలిపారు. గ్రామస్తులందరూ ప్రతి శనివారం రాత్రి 7 గంటలకు హనుమాన్ మందిరానికి వచ్చి ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, నాయకులు ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, రాజు రెడ్డి, అట్ల సత్యపాల్ రెడ్డి, వంగ దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి, అట్ల సత్యపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, భీమన్న, డా. శేఖర్, గంగాధర్, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## ముస్తాబైన గ్రామపంచాయతీలు

**సారంగాపూర్, డిసెంబర్21, ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు రంగులు వేసి నూతనంగా అలంకరించడం జరిగింది. గ్రామ పంచాయితీలకు నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులు నేడు ప్రమాణ స్వీకరణకు ప్రత్యకంగా ముస్తాబు చేశారు. గ్రామ సర్పంచితో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలు చేపట్టారు. అందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని గ్రామ పంచాయితీ కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

మేజర్ గ్రామ పంచాయితీ బజార్‌హత్నూర్‌కు మూడవ సారి సర్పంచ్‌గా పరచ సాయన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పరచ సాయన్నను ఆదివారం గిరాజాయి సర్పంచ్ పేందుర్ అరవింద్, వార్డు సభ్యులు, గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ మనమందరమూ కలిసి కట్టుగా పని చేసి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తూ మన గ్రామాలను ఆదర్శ గ్రామ పంచాయితీలుగా తీర్చి దిద్దుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని మురళీ కృష్ణ, మేత్రి సుధాకర్, తాండ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబవుతున్న గ్రామ పంచాయితీలు

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలు సర్వాంగసుందరంగా ముస్తాబవుతున్నాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచుల, ఉపసర్పంచుల, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఉన్నందున మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలు ముస్తాబు చేయడంలో నిమగ్నమయ్యారు.

## అడెల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**సారంగాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



మండలంలోని సుప్రసిద్ధ దేవాలయమైన అడెల్లి మహా పోచమ్మకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పట్టు సమర్పించారు. ఎమ్మెల్యేకు వాయిద్యాలతో ఘన స్వాగతం పలిపారు. మండల పూజా కార్యక్రమం జరిగిన అనంతరం ఎమ్మెల్యే ఆలయానికి వచ్చి ప్రత్యేకమైనటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ భోజాగౌడ్, ఆలయ కార్యనిర్వాధికారి భూమయ్య, ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సన్మానించారు. అనంతరం జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు నరేష్, రాజారెడ్డి, కారిపే విలాస్, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గారిబ్ నవాజ్ దర్గా ఉర్సు ఉత్సవాలు

**లక్షెట్టిపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

ఫైజానే ఖజాయే ఖజగన్ సయ్యదైన ఖాజా మొయిన్ నోద్దీన్ చిష్తి అజ్మీరీ సంజరి రహమతుల్ల ఆలే ఉర్సు ఉస్తవాలు 22 నుండి 26 వరకు సాయంత్రం 06:30 నుండి లక్షెటిపేట ఖానాఖ ఈ మొహమ్మదీ అజ్మీరీ నుస్రతి గోదావరి రోడ్ న్యూ ప్లాట్స్ వద్ద నిర్వహిస్తున్నారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన వారందరికీ భోజన సౌకర్యం కలదు. ఈ కార్యక్రమం హజ్రత్ సూఫీ సయ్యద్ షా నుస్రత్ అలీ ఖాద్రి, చిష్తి, సబ్రి, రిఫాయి, నక్షబంది, షా వాలి ఇలాహీ వో జామియా సలాసిల్ బా నిస్బత్ ఖానాఖ ఈ మొహమ్మదీ అజ్మీరీ నుస్రతి అదిలాబాద్ షరీఫ్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమం యొక్క ఉద్దేశం ప్రతి ఒక్కరు అందరితో ప్రేమ మర్యాద శాంతి మానవత్వంతో సహాయం చేసే గుణం కలిగి ఉండడం ఈ కార్యక్రమంలో కుల మత భేదాలు లేకుండా అందర్నీ ఆహ్వానిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జైపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

జైపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జైపూర్ విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ తెలిపారు. జైపూర్ సబ్ స్టేషన్‌లో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటుచేస్తున్నందున జైపూర్, మిట్టపల్లి, కాన్కూర్, ముదిగుంట, రసూల్ పల్లి, దుబ్బపల్లి, వెంకటరావుపల్లి, పెగడపల్లి, గంగిపల్లి, ఎల్కంటి గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌కు సన్మానం

**పెంచికల్ పేట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన పెంచికల్ పేట్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ షేక్ ఉస్మాన్ కు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్ కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని చురగొన్న ఉస్మాన్ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం అవుతుందని అన్నారు. నూతన సర్పంచ్ ఉస్మాన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సముద్రాల రాజన్న నాయకులు కృష్ణ, తిరుపతి, సోమన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్న టాక్స్‌ఫోర్స్ పోలీసులు

**కాగజ్‌నగర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం కాగజ్‌నగర్ మండలం దరిగాం సమీపంలోని ఏకలవ్య స్కూల్ వేనుకాల అక్రమంగా పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి మొత్తంగా రూ. 7,100 నగదు స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. అబ్దుల్ సత్తార్, ఎండీ సమీర్, ఎండి ఆరిఫ్, ఇమ్రాన్ ఖాన్‌లను అదుపులోకి తీసుకోగా అబ్దుల్ జావిద్, ఉమన్ ఖాన్‌లు తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ జూద కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఇలాంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ దాడిలో సిసిఎస్ ఎస్.ఐ కందూరి రాజు, హెచ్‌సి మహమూద్, కానిస్టేబుళ్లు విజయ్, రమేష్, హోంగార్డ్ శేఖర్‌లు పాల్గొన్నారు.



పట్టుబడ్డ వ్యక్తులను రూరల్‌పోలీస్‌స్టేషన్‌కు అప్పగించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## అభివృద్ధిని చేసి చూపిస్తా ప్రజల మనసును గెలుచుకుంటా..

**- వర్తక సంఘం ఆధ్వర్యంలో పొనకల్ సర్పంచ్‌కు సన్మానం**

**జన్నారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

పొనకల్ మేజర్ గ్రామ పంచాయితిని మరింతగా అభివృద్ధి చేసి ప్రజల మనసును గెలుచుకుంటానని పొనకల్ మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు. మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో ఆదివారం పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో భారీ మెజారిటీతో గెలుపొందిన పొనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ పొనకల్ గ్రామానికి చేసిన సేవలు అభివృద్ధిని చూసి మళ్లీ ఆయన సతీమణి సుష్మను మళ్లీ అదేవిధంగా పొనకల్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందని నమ్మకంతో పొనకల్ గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపించారు. మేజర్ గ్రామపంచాయతీలో 2919 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం గర్వకారణమని, పొనకల్ గ్రామపంచాయతీ చరిత్రలో ఇప్పటివరకు ఇంత భారీ మెజార్టీ సాధించిన వారే లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్, ప్రధాన కార్యదర్శి జక్కు రమేష్, కోశాధికారి కొమురవెల్లి శివరామకృష్ణ, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్, వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు మల్యాల బాపు, మాజీ అధ్యక్షుడు బండారు మారుతి రాజ్, జక్కు సత్తయ్య మరియు వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



### ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం..

పొనకల్ పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ను ఘనంగా సన్మానించారు. పొనకల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షుడు బోయని నర్సయ్య, కార్యదర్శి మ్యాకల కిరణ్, కోశాధికారి ఐలవేని రవి రాజన్న, తిరుపతి, శేఖర్, సాయి, రవి, జంగా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదిరనున్న కొత్త సర్పంచులు

**దహెగాం, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మూడు విడుతలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన వారు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నూతన సర్పంచ్ గా భాద్యతలు చేపడుతున్న సర్పంచులు గ్రామలను అభివృద్ధి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప పల్లకి సేవ

**నేరడిగొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



మండలంలోని తేజాపూర్ గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవ కనుల పండువగా జరిగింది. వేకువ జామునే అయ్యప్ప స్వామి మాలదారలతో అయ్యప్ప ఉత్సాహం విగ్రహం తో తేజాపూర్ గ్రామ పుర వీదుల గుండా శోభయాత్ర నిర్వహించరు. డిజే చప్పుళ్లతో, అయ్యప్ప పాటలతో నృత్యాలు చేస్తూ స్వాములు ఆనంద డోలికలతో మునిగిపోయారు. మహిళలు మంగళ హారతులతో స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. తేజాపూర్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా సాహితీ సంరక్షణ సమితి సమావేశం

**మంచిర్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

జిల్లా సాహితి సంరక్షణ సమితి డిసెంబర్ మాస మొదటి సమావేశం ఆదివారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఓవర్ బ్రిడ్జి, మంచిర్యాలలో సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఆదివారం నాటి కవిసమ్మేళనంలో ఖగనవ సమాజంలో యువతరంగగ అనే అంశం పై కవులు తమ కవితా గానం చేశారు. సమితి అధ్యక్షులు మాట్లాడుతు సాహితీ సంరక్షణ సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో యవత పాలుపంచుకొని తెలుగు కవులుగా, తెలుగు సంస్కృతి సంప్రదాయలను కాపాడుతూ చక్కని సమసమాజ నిర్మాణంలో స్వచ్ఛందంగా బాగస్వాములు కావాలని స్వాగతించారు. ఈ కార్యక్రమానికి ఈ సంస్థ సంయుక్త కార్యదర్శి బెల్లాల సుగుణాకర్, ఘనపురం సంతోష్, యువకవులు, విద్యార్థులు హాజరైనారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా దాగం మల్లేష్

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



బెల్లంపల్లి పట్టణంలోని గంగారం విజ్ఞాన్ భవన్‌లో బెల్లంపల్లి నియోజకవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామి, మరియు రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ విచ్చేయడం జరిగింది. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమోళి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించిన మహాత్మా గాంధీ పేరును దేశ చరిత్ర నుండి తీసివేసే వంచక కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ భుజాన ఎత్తుకున్నదని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దేశ స్వాతంత్ర పోరాటంలో కనుచూపుకైనా కనబడని బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ ఈరోజు దేశభక్తి కోసం మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. బొల్లం పూర్ణిమ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి కమిటీ నియోజకవర్గ సమస్యలపై సంఘటిత అసంఘటిత కార్మికులను ఏకంచేసి నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని వారి కోరారు. నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి దాగం మల్లేష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా తనను ఎన్నుకున్నందుకు రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ మరియు పట్టణ, మండల, ప్రజా సంఘాల, మరియు ట్రేడ్ యూనియన్ల నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలపై పోరాటాలు నిర్మిస్తూ పార్టీని పూర్వవైభవంలో తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు, తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, వేమనపల్లి మండల కార్యదర్శి అందె పురుషోత్తం, జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం, డిఆర్ శ్రీధర్, మేకల రాజేశం, బొల్లం తిలక్ అంబేద్కర్, కొంకుల రాజేష్, శాలిగామ సంతోష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడిపోశం, శాంతిగని మైన్ ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, సహాయ కార్యదర్శి మంతెన రమేష్, కాసిపేట మైన్ ఫిట్ కార్యదర్శి మినుగు లక్ష్మీనారాయణ, గిరిజన సమాఖ్య హనుమంతు తదితరులు పాల్గొన్నారు.